05.03.2026
గురువారం

www.bestvoicenews.com bestvoice

# బెస్ట్ వాయిస్

తెలుగు దినపత్రిక

సంపుటి:10 | సంచిక : 266 | వెల:రూ 1/- వరంగల్ ఎడిటర్: కె.మోహన్‌రావు పేజీలు 06



4

భద్రకాళి ఆలయంలో ఏపీ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి పూజలు

# పరకాల నా అడ్డ ఈసారి పోటీ పక్కా

- కొండా ఫ్యామిలీ హాట్ కామెంట్
- వేడెక్కిన వరంగల్ పాలిటిక్స్

**బెస్ట్ వాయిస్,వరంగల్:**

పరకాల నియోజకవర్గం పై కొండా ఫ్యామిలీ ఎప్పటినుంచో గురి పెట్టింది. కాంగ్రెస్ సీనియర్ నేత కొండా మురళి బుధవారం కొమ్మల జాతరలో హాట్ కామెంట్ చేశారు. రాజకీయాలకు తన కూతురు కొండా సుస్మిత పాలిటికల్ ఎంట్రీపై స్పందించారు. మంగళవారం కొమ్మాలా జాతరలో చేసిన ప్రకటన తో వరంగల్ జిల్లా రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. పరకాల నియోజకవర్గం కొండా ఫ్యామిలీ అడ్డ అని రాబోయే రోజుల్లో తమ వారసురాలిగా కొండా సుశ్మిత నియోజకవర్గ కార్యకర్తల బాగోవులు చూసుకుంటుంది అంటూ తన రాజకీయ ప్రస్థానం పరకాల నుండే మొదలవుతుందని మురళి ప్రకటించారు. పరకాల నియోజకవర్గం నుంచి కొండా పోటీలో ఉంటుందని స్పష్టం చేశారు. చిట్టక్క కొండా సుష్మిత కొండ మురళి కంటే ధైర్యవంతురాలని ఆమె తిట్టాలంటే ఎవరిని అడిగి తిరుగుతుందని వీడు వాడని లెక్క లేదని కార్యకర్తల కోసం ఏమైనా చేస్తది అంటూ కొండ మురళి ఆవేశంగా ప్రసంగించారు. గీసుకొండ తమ కుటుంబానికి అన్నం పెట్టిన ప్రాంతమని కొమ్మాల లక్ష్మి నరసింహ స్వామి ఇక్కడ జనం తను చావు నుంచి బతికి బయటపడ్డ అని కొండ సంచలన కామెంట్ చేశారు. సుస్మిత మాట్లాడుతూ కొండా దంపతుల రాజకీయ ప్రస్థానం పరకాల నుండే మొదలైంది నేను కూడా పరకాల నుండి ఎమ్మెల్యేగా గెలిచి రాజకీయ ప్రస్థానం మొదలు పెడతాను అని తెలిపారు.



3



## అక్రమంగా తరలిస్తున్న టిప్పర్లు సీజ్



## మావోయిస్టు లొంగుబాట్లు, పునరావాసంపై చర్చ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. దేశ రాజధానిలో జరిగిన ఈ సమావేశం సుమారు గంటకు పైగా కొనసాగింది. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ , మావోయిస్టు కార్యకలాపాల నియంత్రణపై ఈ భేటీలో కీలక చర్చలు జరిగాయి. ఈ సమావేశంలో ప్రధానంగా రాష్ట్రంలోని మావోయిస్టుల అంశం చర్చకు వచ్చింది. మావోయిస్టుల లొంగుబాటు వారికి పునరావాసం కల్పించే అంశాలపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారు. తెలంగాణను మావోయిస్టు రహిత రాష్ట్రంగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం నుండి పూర్తి సహకారం అందించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.ఈ నెల 31న కేంద్ర ప్రభుత్వం నిర్వహించనున్న "మావోయిస్టు రహిత భారత్ కాన్ఫరెన్స్" గురించి కూడా ఈ భేటీలో ప్రాథమిక చర్చలు జరిగాయి. దేశవ్యాప్తంగా నక్సలిజం ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో నిర్వహించే ఈ సదస్సులో తెలంగాణ తరపున అనుసరించాల్సిన వ్యూహాలపై అమిత్ షాతో రేవంత్ రెడ్డి చర్చించినట్లు సమాచారం.



కొడగాని మోహన్‌రావు
-ఎడిటర్
99633 34550

## ఉపాధి హామీ కూలీలకు శుభవార్త..

- ఉపాధి హామీ కూలీల హాజరులో కీలక నిర్ణయం తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం..
- నెట్‌వర్క్ లేని చోట ఆఫ్‌లైన్ హాజరు..
- అంధులైన కూలీలకు కనురెప్ప ఆర్పే నిబంధన నుంచి మినహాయింపు..

మిగతా5లో..



# తెలంగాణ నుంచి అభ్యర్థిత్వాలపై వీడిన సస్పెన్స్

బెస్ట్ వాయిస్,హైదరాబాద్:

తెలంగాణలో రెండు రాజ్యసభ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. అభిషేక్ మనుసింఘ్వీ, కేఆర్ సురేష్ రెడ్డి పదవీ కాలం ముగియడంతో వారి స్థానంలో కొత్తవారిని ఎన్నుకునేందుకు కేంద్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే రెండు సీట్లు కూడా కాంగ్రెస్ ఖాతాలోనే పడనున్నాయి. మరోవైపు ఈ ఎన్నికలో సరిపడ బలం లేకపోయినా 10 మంది ఫిరాయింపు ఎమ్మెల్యేలను ఇరకాటంలో పెట్టేందుకు అభ్యర్థిని బరిలోకి దింపాలని బీఆర్ఎస్ యోచిస్తోంది.

***మను సంఘ్వీ సిట్టింగ్ ఎంపీ**

కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ మను సింఘ్వీ సిట్టింగ్ ఎంపీగా ఉన్నారు. పైగా తెలంగాణ ప్రభుత్వానికి సంబంధించిన కేసులను అటు సుప్రీంకోర్టు ఇటు తెలంగాణ హైకోర్టులో కూడా ఆయనే వాదిస్తున్నారు. దీంతో అభిషేక్ మనుసింఘ్వీకి పార్టీ అధిష్టానం మరో అవకాశం ఇచ్చింది. నామినేషన్ పత్రాలు దాఖలు చేసేందుకు ఇప్పటికే హైదరాబాద్ చేరుకున్నారు అభిషేక్ మను సింఘ్వీ. ఇక రెండో స్థానం కోసం తెలంగాణ నుంచి రాజ్యసభకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేంద్ రెడ్డిని ఎంపిక చేసింది కాంగ్రెస్ పార్టీ. కాగా వీరిద్దరు గురువారం నామినేషన్ వేసే అవకాశం ఉంది. రాజ్యసభ సీటు కోసం అధికార పార్టీలో దాదాపు 16 మంది పోటీ పడ్డారు. వారిలో సీనియర్లే కాదు సూపర్ సీనియర్లు సైతం ఉన్నారు. ఈ నేపథ్యంలో ఎంపీ అభ్యర్థి ఎంపికపై పార్టీ అగ్ర నాయకత్వంతో సీఎం రేవంత్ రెడ్డి బుధవారం న్యూఢిల్లీలో చర్చించారు. చివరకు వేం నరేందర్ రెడ్డి వైపు పార్టీ అధిష్ఠానం మొగ్గు చూపినట్లు తెలుస్తోంది.

**అభ్యర్థిని నిలబెట్టేందుకు బీఆర్ఎస్ యోచన**

మరోవైపు ఈ ఎన్నికలో సరిపడ బలం లేకపోయినా 10 మంది ఫిరాయింపు ఎమ్మెల్యేలను ఇరకాటంలో పెట్టేందుకు అభ్యర్థిని బరిలోకి దింపాలని బీఆర్ఎస్ యోచిస్తోంది. అయితే ఏ సామాజికవర్గానికి టికెట్ ఇచ్చినా ఓడిపోయే సీటు ఇచ్చారన్న విమర్శలు ఎదురవుతాయని గులాబీ పార్టీ ఆలోచిస్తోంది. దీంతో గులాబీ పార్టీ పోటీపై డైలమాలో పడిపోయింది. అసెంబ్లీలో అధికారికంగా 37మంది సభ్యులున్న బీఆర్ ఎస్‌కు.. ఫిరాయింపు ఎమ్మెల్యేల కారణంగా ఆ సంఖ్య 27కు పడిపోయింది. అయితే, రాజ్యసభ ఎన్నికల్లో విప్ జారీ చేయడం ద్వారా.. ఫిరాయింపు ఎమ్మెల్యేలకు చెక్ పెట్టాలని చూస్తోంది. రెండో రాజ్యసభ స్థానాన్ని దక్కించుకునేందుకు.. కాంగ్రెస్‌కు అవసరమైన బలం, బీఆర్ ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేలే కాబట్టి.. ఆ మార్గానికి అడ్డుకట్ట వేసేందుకు విప్ ఆయుధాన్ని విసరాలని చూస్తోంది. ఒకవేళ బీఆర్ఎస్ అభ్యర్థిని నిలపడం ఖాయమైతే.. రెండు స్థానాలను ఏకగ్రీవం చేసుకునే అవకాశం కాంగ్రెస్‌కి ఉండదు. అంతేకాదు, విప్ ధిక్కరించే ఫిరాయింపు ఎమ్మెల్యేలకు తప్పించుకునే ఛాన్సూ ఉండకపోవచ్చు. ఇప్పటికే ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంలో న్యాయపరమైన పోరాటం చేసి.. స్పీకర్ నిర్ణయంతో నిరుత్సాహం చెందిన బీఆర్ఎస్.. తన పాచికతో ఈసారైనా సక్సెస్ అవుతుందా? లేదా? అన్నదే ఆసక్తిరేపుతోంది.

# రేషన్ కార్డుదారులకు గుడ్ న్యూస్.. 3 నెలల బియ్యం ఒకేసారి పంపిణీ

బెస్ట్ వాయిస్,వరంగల్:

రేషన్ కార్డు లబ్ధిదారుల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.రాబోయే వేసవి కాలం దృష్ట్యా ఒకేసారి మూడు నెలల సరిపడా రేషన్ బియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేయాలని నిర్ణయించింది.ఏప్రిల్, మే, జూన్ ఈ మూడు నెలలకు సంబంధించిన బియ్యం ఏప్రిల్ నెలలోనే పంపిణీ జరిగేలా చూడాలని రాష్ట్రాలకు కేంద్ర పౌర సరఫరాల శాఖ లేఖలు రాసింది. మార్చి మొదటి వారంలోనే ఎండలు మండిపోతున్నాయి. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు భారీగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో రాబోయే ఎండలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం తీసుకుంది.

**సన్న బియ్యం నిల్వల సామర్థ్యంపై ఆందోళన**

దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంలోనే రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారు. ఒక్కో లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యం తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ఫుడ్ సెక్యూరిటీ కార్డుల సంఖ్య పెరిగింది. దాదాపు



కోటికి పైగా కార్డులు ఉన్నాయి. ఒకేసారి మూడు నెలలకు సరిపడ కోటా ఇవ్వాలని కేంద్రం సూచించడంతో ఆ మేరకు సరిపడా బియ్యం కోటా నిలువలు, సాధ్యాసాధ్యాలను తెలంగాణ ప్రభుత్వం పరిశీలిస్తోంది.సమస్యలుఒకేసారి మూడు నెలల కోటా పంపిణీ చేయాలని కేంద్రం యోచిస్తుండగా గత అనుభవాల దృష్ట్యా అనేక సమస్యలు సైతం ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయి. గతేడాది వర్షాకాలంలో ఒకే దఫా మూడు నెలల కోటాను పంపిణీ చేశారు. ఆ సమయంలో ఇటు లబ్ధిదారులు, రేషన్ డీలర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మూడు నెలల బియ్యం కోటా ఒకేసారి పంపిణీ చేయడం ద్వారా రవాణా ఛార్జీల ఖర్చు తగ్గనుండటంతోపాటు.. డీలర్లు, హమాలీ కూలీ కలిసొచ్చే అవకాశముంది. కానీ ఆ బియ్యం నిల్వ చేసే సామర్థ్యం లేకపోవడంతో అది డీలర్లకు సమస్యగా మారింది. ఇక మూడు నెలలకు సంబంధించి మూడు ఒక్కో కార్డుదారుడు 3 సార్లు వేలి ముద్ర (థంబ్) వేయాల్సి ఉంది. దీనికి తోడు సర్వస్ సమస్యలతో ఒక్కో కార్డుకు దాదాపు 1520 నిమిషాల సమయం పట్టే అవకాశం ఉంది. ఈ సమస్యలను అధికారులు పరిష్కరించాల్సి ఉంది.

# బాల్యవివాహాలు, శిశువిక్రయాలను అరికట్టాలి

- **ఐసిడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు సిడిపిఓ చంద్రకళ**

బెస్ట్ వాయిస్,మాడ్గులపల్లి:

బాల్యవివాహాలు,శిశువిక్రయలు,అక్రమదత్తతలనుఅరికట్టాల్సిన సామాజి బాధ్యత అన్ని ప్రభుత్వ శాఖల అధికారులదై ఉందని ఐసిడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు సిడిపిఓ చంద్రకళ అన్నారు.బుధవారంఐసిడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోని మాడ్గులపల్లి మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సిడిపిఓ చంద్రకళ ఆధ్వర్యం లో నిర్వహించిన మండల స్థాయి కన్వర్జెన్సీసమావేశంలో సిడిపిఓచంద్రకళమాట్లాడుతూ మండలంలోని 28 గ్రామ పంచాయితులు,ఆవాసగ్రామా లలో బాల్యవివాహాలు, శిశు విక్రయాలు, అక్రమ దత్తత జరగకుండానిర్మూలించాలన్నారు. మండల స్థాయి అధికారులు పిల్లల అక్రమ దత్తత జరగకుండా చూడాలని ఈవిషయమైగ్రామఅధికారులందరికీ ఈ విషయాలను తెలియజేయాలన్నారు.ఎంపీడీఓ



వంశీధర్ మాట్లాడుతూమండలంలోని అన్ని గ్రామపంచాయతీలలోని పంచాయతీ కార్యదర్శులు అందరికీ తెలియజేసి బాల్య వివాహాలుజరగకుండాచూస్తామన్నారు. తహశీల్దార్ సరోజ పావని మాట్లాడుతూ మండల పరిధిలోని జిపిఓలను అప్రమత్తం చేసి బాల్యవివాహాలు సక్రమ దత్తత శిశు విక్రయాలు జరగకుండా అవసరమైన చర్యలుచేపడతామన్నారు.కవస్ఐ కృష్ణయ్యమాట్లాడుతూ మండల పరిధిలోని ఈ గ్రామంలో అయిన బాల్య వివాహాలు జరిగినట్లయితే కేసు నమోదు చేయడం జరుగుతుందని, పిల్లల అమ్మకాలు జరిగిన అక్రమ దత్తత జరిగిన కేసు నమోదు చేయడంజరుగుతుందన్నారు. ఈ మేరకు గ్రామ పోలీస్ అధికారులకు అప్రమత్తం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ రమణ శ్రీ,ఏపీఎం మధు,ఎపిఒ శ్రీనివాస్ రెడ్డి, అంగన్వాడి సూపర్వైజర్లు జి.లక్ష్మి , జె. నాగమణి,పోషణఅభియాన్ రమణి, అంగన్వాడీ టీచర్లు సుశీల,మరియమ్మ,సాయమ్మ,అరుణశ్రీతదితరులుపాల్గొన్నారు.




# ఎన్ఆర్ లక్ష్మణ్ రావు నేతృత్వంలో హోలీ వేడుకలు

బెస్ట్ వాయిస్,హైదరాబాద్:

బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ఆర్ లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో బుధవారం పబ్లిక్ గార్డెన్స్‌లో వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి హోలీ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సాంప్రదాయ రంగులు చల్లుకుని పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుక వివిధ వయసుల పౌరులలో కమ్యూనిటీ బంధం మరియు సాంస్కృతిక ఐక్యతను నొక్కి చెప్పింది. కిషన్ గుంజ్ నాలా ప్రాంతం లో స్థానిక నివాసితులతో కలసి ఆయన హోలీ జరుపుకున్నారు. సమాజ సంబంధాలను బలోపేతం చేయడం మరియు అట్టడుగు స్థాయిలో పండుగ స్ఫూర్తిని పంచుకోవడంపై దృష్టి ఆయన దృష్టి సారించారు.ఈ సందర్భంగా ఎన్. ఆర్. లక్ష్మణ్ రావు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు తన హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో ఐక్యత, సామరస్యం, సామూహిక వేడుక యొక్క ప్రాముఖ్యతను ఆయన హైలైట్ చేశారు.

# అణగారిన స్వరాల ఆవిష్కరణకు తెలంగాణ సాహిత్యం సిద్ధమేనా?

తెలంగాణ ఆవిర్భావం తర్వాత ప్రాంతీయ అస్మిత, సామాజిక న్యాయం, భాషా స్వరూపం వంటి అంశాలు సాహిత్య రంగంలో ప్రధాన చర్చలుగా మారాయి. అయితే ఈ చర్చల మధ్య మైనారిటీ వాద సాహిత్యం ఇప్పటికీ తన స్థానం కోసం పోరాడుతూనే ఉంది. అణగారిన వర్గాల అనుభవాలను, మత-సాంస్కృతిక ప్రత్యేకతలను, జీవన పోరాటాలను ప్రతిబింబించే ఈ సాహిత్యం సమాజానికి అవసరమైన అద్దమై నిలుస్తున్నా, ప్రధాన స్రవంతి దృష్టిలోకి రావడంలో ఇంకా వెనుకబడింది.Hyderabad వంటి బహుళ సంస్కృతుల నగరంలో ముస్లిం, క్రైస్తవ, ఆదివాసీ మరియు ఇతర మైనారిటీ వర్గాల జీవన విధానం తెలంగాణ సమాజ నిర్మాణంలో అంతర్భాగం. ఈ వాస్తవాన్ని సాహిత్యం నిర్లక్ష్యం చేయలేదు. అయినప్పటికీ, ఈ వర్గాల అనుభవాలను ప్రతిబింబించే రచనలు తరచుగా "ప్రత్యేక వర్గ సాహిత్యం"గా పక్కనబెట్టబడుతున్నాయి. ఇది కేవలం సాహిత్య సమస్య మాత్రమే కాదు; ఇది సామాజిక న్యాయం అంశం కూడా.ప్రస్తుతం సమాజంలో పెరుగుతున్న మత-రాజకీయ ధోరణులు రచయితల స్వేచ్ఛపై పరోక్ష ఒత్తిడిని సృష్టిస్తున్నాయి. మైనారిటీ వాద రచనల్లో వ్యక్తమయ్యే అసంతృప్తి, అసమానతలపై విమర్శలను కొందరు విభజనాత్మకంగా అభివర్ణించడం ఆందోళనకరం. సాహిత్యం సమాజంలోని గాయాలను బయటపెడితే, దానిని అణచివేయడం కంటే పరిష్కార మార్గాలపై చర్చించాల్సిన అవసరం ఉంది.భాషా పరంగా కూడా ఈ సాహిత్యం ప్రత్యేకత కలిగి ఉంది. తెలంగాణ ప్రాంతీయ ఉచ్చారణ, Urdu ప్రభావం కలిగిన పదజాలం, స్థానిక సంస్కృతికి చెందిన రూపకాలు — ఇవన్నీ కలిపి ఒక ప్రత్యేక శైలిని సృష్టిస్తున్నాయి. అయితే ఈ భిన్నతను కొందరు సాహిత్య ప్రమాణాలకు విరుద్ధంగా భావించడం సరైన దృక్కోణం కాదు. భాష మారితే భావవ్యక్తీకరణ కూడా మారుతుంది; అదే సాహిత్య వైవిధ్యానికి మూలం.ప్రచురణ రంగంలోనూ మైనారిటీ వర్గాల రచయితలకు సమాన అవకాశాలు లభించడం లేదు. చిన్న పత్రికలు, ఆన్‌లైన్ వేదికలు మాత్రమే వీరికి ఆశ్రయం అవుతున్నాయి. విశ్వవిద్యాలయ స్థాయిలో పరిశోధనలు పెరుగుతున్నా, అవి ఇంకా విస్తృత ప్రజావర్గాలకు చేరడం లేదు. ఉదాహరణకు Osmania University వంటి సంస్థల్లో జరుగుతున్న పరిశోధనలు సమాజ చర్చలుగా మారితేనే ప్రయోజనం.సంపాదకీయంగా చెప్పాలంటే — మైనారిటీ వాద సాహిత్యాన్ని "ప్రత్యేకం"గా కాక "అవసరం"గా చూడాలి. సమానత్వాన్ని విశ్వసించే సమాజం, విభిన్న స్వరాలకు సమాన స్థానం కల్పించాలి. ప్రభుత్వ స్థాయిలో ప్రోత్సాహకాలు, సాహిత్య అకాడమీల ప్రత్యేక అవార్డులు, పాఠ్యాంశాల్లో చేర్పులు వంటి చర్యలు తీసుకుంటే ఈ వర్గాల రచయితలకు న్యాయం చేసినట్టవుతుంది. సాహిత్యం ఎప్పుడూ మార్పుకు మార్గదర్శి. తెలంగాణ సమాజం నిజమైన సమగ్రతను సాధించాలంటే మైనారిటీ వాద సాహిత్య స్వరాలను వినాలి, అర్థం చేసుకోవాలి, గౌరవించాలి. వినిపించని స్వరాలకు వేదిక కల్పించడం సమాజ పురోగతికి మొదటి అడుగు.



సంపాదకులు:
అక్రమ్ మొహమ్మద్,
తెలుగు అధ్యాపక ఉపాధ్యాయులు,
M.A., M.Sc., M.S.W.,
M.Ed., UGC NET (Tel).



# ఆలయంలో ఇంటలిజెన్స్ ఎస్పి పూజలు

బెస్ట్ వాయిస్,పాలకుర్తి:
జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని స్వయంభు శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామిని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీ భాస్కర్ డి.ఎస్.పి సత్యనారాయణ బుధవారం స్వామివార్లను దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేసి స్వామి వార్ల ఆశీస్సులు పొందారు. వారితో పాటు పాలకుర్తి ఎస్సై పవన్ కుమార్ ఇంటలిజెన్స్ హెడ్ కానిస్టేబుల్ సురేష్ కానిస్టేబుల్ రాజ్ కుమార్ పాల్గొన్నారు.



# అనారోగ్యంతో పుట్ట ఎల్లయ్య మృతి


- **అంత్యక్రియలకుహాజరైనబంధువులకు భోజనంఅందించిన సర్పంచ్ అనిత- వెంకట్ రెడ్డి**

బెస్ట్ వాయిస్,మాడ్గులపల్లి:
మండలంలోనిఇస్కబావిగూడెం గ్రామానికి చెందిన పుట్ట ఎల్లయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. బుధవారం నిర్వహించినపుట్ట ఎల్లయ్యఅంత్యక్రియలకుదూర ప్రాంతాల నుండి హాజరైన బంధుమిత్రులకు కుటుంబ సభ్యులకు గ్రామపంచాయతీ సర్పంచ్ కల్లూరిఅనితవెంకట్ రెడ్డి ఆధ్వర్యంలోభోజనసదుపాయం కల్పించారు. మృతు ని అంత్యక్రియలు ముగిసిన అనంతరం బంధుమిత్రులు కుటుంబ సభ్యులకు సర్పంచ్ కల్లూరి అనిత దగ్గరుండి స్వ యంగా భోజనం వడ్డించారు. గ్రామ సర్పంచ్ కల్లూరి అనిత సేవానీరతినిప లువురుకొనియాడారు.




# అక్రమంగా తరలిస్తున్న టిప్పర్లు సీజ్

బెస్ట్ వాయిస్,మిర్యాలగూడ:
తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన అక్రమ ఇసుక, మట్టి రవాణా నిషేధం ఆదేశాల మేరకు అక్రమ ఇసుక, మట్టి రవాణాను నిరోధించడం కోసం పెట్రోలింగ్ డ్యూటీ నిర్వహిస్తుండగా బుధవారం మధ్యాహ్నం ఆలగడప టోల్గేట్ వద్దకు పెట్రోలింగ్ సిబ్బంది వెళ్లేసరికి నేరేడుచర్ల వైపు నుండి మిర్యాలగూడ వైపుకు అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు టిప్పర్లు రాగా డ్రైవర్ల వద్ద మట్టి రవాణా అనుమతి పత్రాలు అడగగా ఎటువంటి అనుమతి పత్రాలు లేకపోవడం తో టిప్పర్ నెంబర్లు టీజీ 05 యు 4786, టీఎస్ 08 యూఎఫ్ 0266లను సీజ్ చేసి స్వాదీనం చేసుకుని పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి టిప్పర్ వాహనాల యజమానులు, డ్రైవర్ల మీద కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని రూరల్ ఎస్ఐ ఎం. వెంకటేశ్వర్లు తెలిపారు. అదేవి



ధంగా సాయంత్రం మూడు గంటల సమయంలో మిర్యాలగూడ కాల్వపల్లి వైపు నుండి మిర్యాలగూడ వైపు అక్రమంగా మట్టి తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు టీఎస్ 29 టీబీ 3911, టీఎస్ 05 యుఎఫ్ 3758లను స్వాదీనం చేసుకుని ట్రాక్టర్ డ్రైవర్, ఓనర్లపై కేసు నమోదు చేశామన్నారు.మిర్యాలగూడ మండలపరిధిలోనిగ్రామాలలో ఎవరైనా అక్రమంగా ఇసుక కానీమట్టిగానేతరలిస్తున్నారనే విషయంతెలిస్తేసమాచారం ఇవ్వాలన్నారు.






# చాడ ఇంద్రసేనారెడ్డిధనలక్ష్మికుటుంబ సభ్యుల ఔదార్యం

- **సల్కునూరుశ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయఅభివృద్ధికి రూ.5,01,116 విరాళం**

బెస్ట్ వాయిస్,వేములపల్లి:
మనసుంటేమార్గంఉంటుందని,పుట్టిపెరిగినఊరిలోభక్తులు కోరిన కోరికను తీర్చి గ్రామం లో పాడి పంటలు సమృద్ధిగా ప్రజలందరూసుఖసంతోషాలతో ఉండేలా చల్లని దీవెనలు అందిస్తున్న స్వయంభూశ్రీలక్ష్మీనరసింహ స్వామి దేవాలయ అభివృద్ధికితనవంతుసహకారంఅందించేందుకు ముందుకు వచ్చారుచాడఇంద్రసేనారెడ్డిధనలక్ష్మి ,కుటుంబసభ్యులు.అనుకున్నదేతడువుగా వేములపల్లిమండలంసల్కునూరు గ్రామా నికిచెందిన చాడ.ఇంద్రసేనా రెడ్డిధనలక్ష్మి దంపతులకుమారుడుచాడ.శ్రీనివాసరెడ్డిసునంద , చాడ నిఖిల్ రెడ్డి,ఐఎఫ్ఓ శ్రావణి దినేష్ రెడ్డి సల్కునూరు గ్రామంలోని ప్రసిద్ధిగాంచిన స్వయంభూశ్రీలక్ష్మీనరసింహ స్వామిదేవాలయఅభివృద్ధి, జాతరనిర్వహణకురూ.5,01,116బారీవిరాళంఅందజేశారు. ఈ మేరకు విరాళంమొత్తాన్ని చెక్కురూపేణగ్రామపురప్రముఖుల సమక్షంలో దేవాలయం కమిటీసభ్యులకుఅందజేశారు.చాడ.ఇంద్రసేనారెడ్డిధనలక్ష్మికుటుంబ సభ్యులఔదార్యాన్ని గ్రామస్తులుకొనియాడికృతజ్ఞతలు తెలిపారు.స్వయంభూశ్రీలక్ష్మీనరసింహస్వామిఆశీస్సులుఎల్లప్పుడూరు. చాడ.ఇంద్రసేనారెడ్డిధనలక్ష్మికుటుంబసభ్యులపై ఉండాలనిగ్రామస్తులు ఆకాంక్షించారు.

# శ్రీ సాయి విజ్ఞాన భారతిలో హోళీ వేడుకలు

బెస్ట్ వాయిస్,వరంగల్:
వరంగల్ జిల్లా 14వ డివిజన్లోని మణికంఠ కాలనీలో గల శ్రీ సాయి విజ్ఞాన భారతి హైస్కూల్ నందు రంగుల పండుగ హోళీ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. భారతదేశంలోని పండుగలలో అతి పురాతనమైన పండుగ హోళీ అని రాక్షసుడైన హిరణ్యకశపుడు తన కుమారుడైన ప్రహ్లాదున్ని హరినామస్మరణ చేయకుండా అడ్డుకోవాలన్న ప్రయత్నంలో భాగంగా తన సోదరి అయిన హోళికా అనే రాక్షసిని పిలిచి ప్రహ్లాదున్ని తన ఒళ్ళో కూర్చోబెట్టుకొని దహనం చేయాల్సిందిగా ఆజ్ఞాపించాడు. వెంటనే హోలీ కానే రాక్షసి ప్రహ్లాదుని తన ఒళ్ళో కూర్చోబెట్టుకొని తన ఒంటికి నిప్పంటించుకోవడంతో హోళికా మాత్రమే దహనం కావడంతో చెడుపై మంచి ఎప్పటికైనా గెలుస్తుందని ఆ ప్రాంత



ప్రజలు ఒకరిపై ఒకరు రంగులు జల్లుకొని ఎంతో సంబరంగా హోలీ పండుగను జరుపుకున్నారు. అదే ఆనవాయితీగా ప్రతి ఏటా కాముని పున్నమి ముందు రోజున హోళికా దహనం చేసి మరుసటి రోజున హోలీ పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. కాబట్టి విద్యార్థిని విద్యార్థులంతా గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమిటంటే ఎప్పటికైనా చెడుపై మంచి విజయం సాధిస్తుందని కనుక మనం ఏ ఒక్కరికి హాని తలపెట్టకుండా ఉండాలని సూచించారు. అన్ని పండుగల్లో కెల్లా పిల్లలకు అత్యంత ఇష్టమైన పండుగ హోలీ పండుగని అందువల్ల ప్రతి సంవత్సరం తమ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులచే హోలీ పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయ బృందం ఒకరికొకరు రంగులు పూసుకుని హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎస్.స్వాతి, ఎం.రాధా,రిజ్వానా ,ఫాతిమా, శ్రావణి,లతా శ్రీ, చందన మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కాకతీయ యూత్ క్లబ్ ఆట స్థలాన్ని కబ్జా కోరుల నుండి విడిపించండి

- **కాకతీయ యూత్ గౌరవ అధ్యక్షులు గడ్డం నాగార్జున**

బెస్ట్ వాయిస్,కేసముద్రం:
ఈ సందర్భంగా కాకతీయ యూత్ గౌరవ అధ్యక్షులు గడ్డం నాగార్జున మాట్లాడుతూ మా గ్రామానికి చెందిన వారందరమూ కలిసి 1976 సంవత్సరంలో కాకతీయ యూత్ క్లబ్ ని ఏర్పాటు చేసుకొని 200 మంది సభ్యులు కలిసి 1070/1989 రిజిస్ట్రేషన్ చేసుకున్నాము.మా క్లబ్ కి ఆటస్థలం కాలి జాగా ఒక గదిలో సహా 39 గుంటలో సర్వే నెంబరు 323 ఇల్లు నెంబరు 2 68/6 గల దానిని పాల్వాయి రాగోత్తం రెడ్డి తండ్రి ధర్మారెడ్డి కాట్రపల్లి అను ఇతను భూమిని మంగలి నారాయణ దగ్గర కొనుగోలు చేసి మా కాకతీయ క్లబ్ కి ఆట స్థలం నిమిత్తం దానం ఇవ్వడం జరిగింది.

1976 సంవత్సరం అప్పటినుండి ఈరోజు వరకు పట్టాలో పహానిలో ఆ భూమిపై మా క్లబ్ వాళ్ళ పై పేరు ఉండి ఆటస్థలం గా వినియోగించుకుంటూ అన్ని ప్రభుత్వ రుసుములో గ్రామపంచాయతీకి పన్నులు చెల్లిస్తున్నాము అయితే ప్రస్తుతం ఈ భూమిని జల్లే యాకాంబరం తండ్రి అంజయ్య, జల్లే రవీందర్ తండ్రి సాలయ్య, జల్లే విజేందర్ తండ్రి ఆమోసు, జల్లే అనీల్ తండ్రి సంజీవ R/o కాట్రపల్లి అనువారు మా కాకతీయ యూత్



ఆట స్థలాన్ని 24 2 2026 రోజున కబ్జా చేసి పిల్లర్ బోంధాలు తీసుకున్నారు.దాంతో మేము అందరం ఆట స్థలం దగ్గరికి వెళ్లి ఆపినాము.మా యూత్ ఆట స్థలంలో పిల్లర్ బొందలు తీయకండి అని చెప్పినందుకు మేము అలాగే తీస్తాము మా కుల సంఘానికి ఫంక్షన్ నిర్మించుకుంటాము అని చెప్పుకుంటూ ఒకవైపు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహ ఆవిష్కరణ ముసుగులో మా ఆట స్థలాన్ని మొత్తం కబ్జా చేశారు. వారి స్వార్థం కోసం బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని తాళ్లతో కట్టి ఇష్ట రీతి గా గుంజుకొని వచ్చి మోకాళ్ళ లోతు మా ఆట స్థలం లో పెట్టి అంబేద్కర్ ను అవమానపరచడం జరిగింది. ఆట స్థలం లో మీరు మమ్మల్ని ఏం చేసుకుంటారో చేసుకోండి. పై వారందరూ ఎస్సీ కాలనీ మహిళలను అందరిని మా పైకి ఉసిగొలుపుతూ నానా బూతులు తిట్టిపిస్తూ మా పైకి కొట్టడానికి రావడం జరిగింది.మా యూత్ స్థలంలో మేము మొరం పోస్తుంటే ఆపి మాపై దాడి చేయడానికి ప్రయత్నం చేశారు. మా యూత్ ఆటస్థలాన్ని కబ్జా చేసిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకొని మా ఆట స్థలాన్నీ కబ్జా కోర్ల నుండి కాపాడాలని స్థానిక తహసిల్దార్ ను కోరడం జరిగింది. తహసిల్దార్ సానుకూలంగా స్పందించి మీ గ్రౌండ్ ని మీకే ఉంచే విధంగా ఆ గ్రౌండ్లో ఎలాంటి పనులు కానీ ఇతర వ్యక్తులు రాకుండా చేస్తా అని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నల్లగొప్పుల రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ హరీష్, యూత్ క్లబ్ సభ్యులు నారాయణ,గంగ పురం రవి ఎదురబోయిన శ్రీకాంత్, బూర సురేష్,గడ్డం రాజు,కట్ట యాకయ్య మాధవ పెద్ది రాజేష్ రెడ్డి, బేతు సురేందర్మరియు తదితరులు పాల్గొన్నారు.





# భద్రకాళి ఆలయంలో ఏపీ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి పూజలు

బెస్ట్ వాయిస్,వరంగల్:

వరంగల్ మహానగరం లో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిన్ సి.హెచ్. మానవేంద్రనాథ్ రాయ్ బుధవారం సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన జస్టిన్ మానవేంద్రనాథ్ కి ఆలయ ధర్మకర్త తొనుపునూరి వీరన్న అధికారులు వేదస్వస్తి మంగళవాద్యాలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా ఆదిశంకరాచార్యుల ను వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం అర్చకులు టక్కర్ల సత్యం ఆధ్వర్యమున అర్చకులు వేద విద్యార్థులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కోర్టు పలువురు న్యాయమూర్తులు ఆలయ కార్యనిర్వహణాధికారి రామల సునీత తదితరులున్నారు.

**భద్రకాళి ఆలయంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే పుట్టిన రోజు వేడుకలు**

వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కె.ఆర్ నాగరాజు తన జన్మదినమును పురస్కరించుకొని ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. ఆలయానికి విచ్చేసిన ఎం.ఎల్.ఏ కు ఆలయ అధికారులు ధర్మకర్తలు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. పూజానంతరం ఆలయ స్నపన మండపంలో అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ సందర్భంగా టి.ఎన్ జి.ఓ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ పలువురు యూనియన్ నాయకులు కార్పోరేటర్ జన్ను షీబారాణి అనిల్ తదితరులు దుశ్శాలువలతో సత్కరించి పుష్పగుచ్ఛములు అందజేశారు.



# లక్ష్మీదేవిగూడెంలోఈశ్వర బంధం

- **200మందికిభోజనసదుపాయం**

బెస్ట్ వాయిస్,వేములపల్లి:

వేములపల్లి మండలం లక్ష్మీ దేవిగూడెం గ్రామానికి చెందిన గంట.సుగుణమ్మ(65)అనారోగ్యానికిగురై మంగళవారం మృతిచెందడంజరిగింది. విషయం తెలుసుకున్న గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎలికట్టి భరత్ కుమార్ మృతురాలి కుటుంబసభ్యులనుపరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.అనంతరంమృతురాలీదానసంస్కారాలకువివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన బంధు మిత్రులకు ఈశ్వర భంధం కార్యక్రమంలోభాగంగా బిఎల్ఆర్ బ్రదర్స్ సహకారంతో 200 మందికి భోజనాలు ఏర్పాటుచేయడంజరిగినది.ఈ కార్యక్రమంలో, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు లకుడు, సతీష్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, గంటా.నర్సయ్య, చింతకాయల గురవయ్య, నాగరాజు, గోపీచంద్ బిఎల్ ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.



# భద్రకాళి అమ్మవారికి వెండి వడ్డానం,కన్నులు బహూకరణ

బెస్ట్ వాయిస్,వేములపల్లి:

మనసుంటేమార్గంఉంటుందని,పుట్టిపెరిగినఊరిలో భక్తుల కోరిన కోరికను తీర్చే భద్రకాళి అమ్మవారికి ఆమనగల్లు గ్రామానికి చెందిన ఉత్తర్ల సైదులు మౌనిక దంపతులు వెండి వడ్డానం, కన్నులు బహూకరించారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ.గ్రామంలో పాడి పంటలు సమృద్ధిగాఉండి ప్రజలందరూసుఖసంతోషాలతో ఉండేలా అమ్మవారి ఆశీసులు చల్లని దీవెనలు గ్రామ ప్రజలందరికీ ఉండాలని కోరుకున్నట్లుచెప్పారు.దేవాలయ అభివృద్ధికి తనవంతు సహకారం ఉంటుందన్నారు. దేవాలయ ఇంచార్జ్ మేనేజర్ మృత్యుంజయ శాస్త్రి,అర్చకులు రెంటాల సతీష్ శర్మ దాతలను శాలువతో సన్మానించి అభినందించారు.





# ఎస్సీ బాలుర వసతి గృహంపై ఆకస్మిక తనిఖీ

- **జిల్లా కలెక్టర్ సత్య శారద**

బెస్ట్ వాయిస్,వరంగల్:

వరంగల్ పట్టణంలోని శివనగర్ ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహాన్ని బుధవారం రాత్రి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా సందర్శించారు. వసతి గృహంలో నివసిస్తున్న విద్యార్థుల హాజరు వివరాలను రికార్డులతో సరిపోల్చి పరిశీలించారువిద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి నాణ్యతపై ఆరా తీశారు. బియ్యం బస్తాల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని పరిశీలించడంతో పాటు బియ్యం స్టాక్ రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. నిల్వ ఉంచిన కూరగాయలను కూడా పరిశీలించి వాటి నాణ్యతను పరిశీలించారు. మెనూ



ప్రకారం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం మరియు స్నాక్స్ సమయానికి, సరైన ప్రమాణాలతో అందుతున్నాయా లేదా అనే అంశంపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా కంప్లైంట్ బాక్స్‌లో తెలియజేయాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా క్రమశిక్షణతో చదువుకోవాలని ప్రోత్సహించారు. వసతి గృహంలో విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా ప్రత్యేక ట్యూటర్‌ను నియమించి అదనపు పాఠాలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీలో జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి పుష్పలత, హాస్టల్ వార్డెన్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్యభట్ట పాఠశాలలో అధికారుల విచారణ

- **విచారణలో నేరం రజువైతే కఠిన చర్యలు**

బెస్ట్ వాయిస్,తొర్రూరు:

తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఆర్యభట్ట పాఠశాలలో గత నెల 24న విద్యార్థిపై హత్యాయత్నం జరిగిన ఘటనలో విద్యార్థి తల్లిదండ్రులు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ కు గ్రీవెన్స్ సెల్ లో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో బుధవారం స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ నజీముద్దీన్, నెల్లికుదురు, తొర్రూరు ఎంఈఓలు రాందాస్, బచ్చయ్య, ఎస్సై ఉపేందర్ ల సమక్షంలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా బాధిత తల్లిదండ్రులు, విద్యార్థులు, పాఠశాల వార్డెన్ మురళి, కరస్పాడెంట్ మధుకర్ రెడ్డిలను విచారించారు. అనంతరం ఆర్యభట్ట స్కూల్ హాస్టల్, విద్యార్థి ఉన్న హాస్టల్ గదిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఇరువైపులా సాక్ష్యాలను తీసుకొని పై అధికారులకు నివేదికను అందజేస్తామని, నిజంరుజువైతే పాఠశాలపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు.

# చిన్నారిని ఆశీర్వదించిన పగడాల

బెస్ట్ వాయిస్, ఆత్మకూర్:

ఆత్మకూరు మండలంలోని చౌల్లపల్లి గ్రామానికి చెందిన బోళ్ల నాగరాణిరమేష్ ల పుత్రిక నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కు బిజెపి రాష్ట్ర నా యకులు, పరకాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా పగడాల కాళీప్రసాదరావు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి, ఆర్టిఐ యాక్ట్ జిల్లా కన్వీనర్ ఎదులపురం శ్రావణ్,చౌల్లపల్లి గ్రామ సర్పంచ్ మోరె రాజేశ్వరరావు,జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు గౌడ్,మాజీ మండల



అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం,మండల ప్రధాన కార్యదర్శి రవ్వ శివప్రసాద్, మండల ఉపాధ్యక్షులు పూజారి రవి,పిసాల సాంబయ్య,మండల కార్యదర్శి వజ్ర రవికుమార్, బీజేవైఎం మండల అధ్యక్షుడు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి,మహిళా మోర్చా అధ్యక్షురాలు వేములపల్లి శ్రీలత, వార్డ్ మెంబర్ కుక్కముడి కిరణ్, యదా కుమార్,బూత్ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉప ముఖ్యమంత్రి కుమారుడి వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్

బెస్ట్ వాయిస్,మిర్యాలగూడ: హైదరాబాద్ లో బుధవారం జరిగిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కుమారుడి పెళ్ళి వేడుక మహోత్సవంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి,తోపాటుమిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల.లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, పాల్గొన్నారు. వీరితో పాటుగా సినీ సంగీత దర్శకులు, రచయిత వందేమాతరం శ్రీనివాస్ తదితర కాంగ్రెస్ సీనియర్ నాయకులుతదితరులుపాల్గొనినూతనవధూవరులనుఆశీర్వధించారు.




# ఆడబిడ్డకు అండగా మేరుగుఅశోక్

బెస్ట్ వాయిస్,వరంగల్: వరంగల్ తూర్పు నియోజకవర్గంలో శివనగర్ 35 డివిజన్ కొమ్మెర మనెమ్మ లక్ష్మణచారీల కుమార్తె శ్రావణి వివాహం ఈ నెల 5 న జరుగుతుండగా పెళ్లి కూతురుకు నూతన వస్త్రాలు పెట్టి, ఆర్థిక సహాయం చేసిన 35 డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ కాండిడేట్ మేరుగు అశోక్.ఈ కార్యక్రమంలో 35 పద్మశాలి అధ్యక్షులు గడ్డం రవి, స్థానిక పెద్దలు బేర కిషన్, గటిక రాంచందర్,ఎండి సలీం, తదితరులు పాల్గొన్నారు.



# పాలకుర్తిలో ఘనంగా హోలీ సంబరాలు

బెస్ట్ వాయిస్,పాలకుర్తి: జనగామ జిల్లా వ్యాప్తంగా బుధవారం హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. చిన్నా పెద్దా కలిసి రంగులు చల్లుకుంటూ సంబరాలు చేసుకుంటున్నారు. పాలకుర్తి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న ఉప సర్పంచ్ గాదెపాక కిరణ్ గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి హోలీ సంబరాలు జరుపుకున్నారు. ఈ హోలీ సంబరాలలో వివిధ వర్తక వ్యాపార సంఘాలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జడ్పీ సీఈవో

బెస్ట్ వాయిస్ ఆత్మకూర్ : హనుమకొండ జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వణ అధికారి అయిన వి శేషాద్రి ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయమును బుధవారం సందర్శించి ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా సీఈవో బి శేషాద్రి కార్యాలయ స్థాపన అంశాలపై మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏం శ్రీనివాస్ రెడ్డి, ఏ పీ ఓ రాజిరెడ్డిని ఎం జి ఎన్ ఆర్ ఈ ఎస్ పనుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఇందిరమ్మ నిర్మాణము పై చర్చించి లబ్ధిదారులకు వెంటనే ఎప్పటికప్పుడు సందర్శించి వెంటనే బిల్లులు వచ్చేలా చూడాలన్నారు ఈనెల 6 నుండి 12 వరకు నిర్వహించబోయే ప్రజాపాలన కార్యక్రమాలపై సిద్ధంగా ఉండాలని వాటి గురించి సిబ్బందికి సూచనలు తెలియజేయాలని అన్నారు. అదేవిధంగా 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా చేపట్టిన ఎంపీ సెక్టార్ జడ్పీ సెక్టార్ పనులను పూర్తి చేయాలని అన్నారు చేయూత పింఛన్లపై చర్చించి కార్యాలయ సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చినారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం శ్రీనివాస్ రెడ్డి, కార్యాలయపర్యవేక్షకులు ఏ వసంతారావు,మండల పంచాయతీ అధికారి కె యోగిత, ఏపీవో రాజిరెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# బిజెపిలో చేరిక

బెస్ట్ వాయిస్, ఆత్మకూరు : ఆత్మకూరు మండలంలోని పెద్దాపురం గ్రామానికి చెందిన గోరంటల సుమన్ బిజెపి పార్టీలో చేరారు.కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపిలో చేరానని అన్నారు. బిజెపి పార్టీలో చేరిన గోరంట్ల సుమన్ ని బిజెపి రాష్ట్ర నాయకులు,పరకాల నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు బిజెపి పార్టీ కండువ కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పగడాల మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కేంద్రంలో చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణుగౌడ్,ఆర్టిఐ యాక్ట్ జిల్లా కన్వీనర్ ఎదులపురం శ్రావణ్,చౌల్లపల్లి గ్రామ సర్పంచ్ మోరె రాజేశ్వరరావు,మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం,మండల ప్రధాన కార్యదర్శి రవ్వ శివప్రసాద్, మండల ఉపాధ్యక్షులు పూజారి రవి,పిసాల సాంబయ్య మండల కార్యదర్శి వజ్ర రవికుమార్, బీజేవైఎం మండల అధ్యక్షుడు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి,మహిళా మోర్చా అధ్యక్షురాలు వేములపల్లి శ్రీలత,వార్డ్ మెంబర్ కుక్కముడి కిరణ్,యదా కుమార్,బూత్ అధ్యక్షులు వేముల సురేష్, నకినబోయిన రమేష్,మామునూరి శ్రీనివాస్,పూజారి కమలాకర్ తదితరలు పాల్గొన్నారు.



# లైన్ మేన్ డే వేడుకలు

బెస్ట్ వాయిస్ ,ఆత్మకూర్ : లైన్ మెన్ డే సందర్భంగా ఆత్మకూరు మండల కేంద్రంలో అసిస్టెంట్ ఇంజనీర్ టి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో లైన్మెన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.లైన్ మెన్ డే సందర్భంగా సీఎండీ ఆదేశాల మేరకు ఏఈ స్టాఫ్ అందర్నీ లైన్ మాన్ డే సందర్భంగా స్టాఫ్ అందర్నీ అన్మాన్ కార్మికులతో సహా శాలువాలతో ఘనంగా సత్కరించి, విధి నిర్వహణలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అందరితో ప్రమాణం చేయించి,ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ గోవర్ధన్ రెడ్డి,లైన్ ఇన్స్పెక్టర్ దామోదర్, లైన్మెన్ లింగమూర్తి, రవి, సంతోష్ బాబు, అసిస్టెంట్ లైన్మెన్ రాజేందర్, జూనియర్ లైన్మెన్ సంపత్ అన్మాన్ కార్మికులు వరుణ్ గౌడ్, కిరణ్ వెంకటేష్ ,మోహన్, లక్ష్మణ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధి హామీ కూలీలకు శుభవార్త..

బెస్ట్‌వాయిస్, స్టేట్ బ్యూరో: ఉపాధి హామీ పథకం కింద పనిచేసే కూలీలకు ఎదురవుతున్న సాంకేతిక ఇబ్బందులను తొలగిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా హాజరు నమోదు విషయంలో నెట్‌వర్క్ సమస్యలు, మొబైల్ యాప్ పనితీరు వల్ల కూలీలు నష్టపోకుండా నిబంధనలను సులువు చేస్తూ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ డి.దివ్య ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మార్పుల కారణంగా ఉపాధి పనికి వెళ్లే కూలీలకు ఎన్నో ప్రయోజనాలు చేకూరనున్నాయి. చాలాచోట్ల సిగ్నల్ లేకపోవడం వల్ల కూలీల హాజరు నమోదు కావడం లేదు. ఇకపై 'నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్' (NMMS) యాప్‌లో ఆఫ్‌లైన్ మోడ్‌లో హాజరు తీసుకోవచ్చు. పని ప్రదేశంలో ఫొటోలు, వివరాలు రికార్డ్ చేసి, నెట్‌వర్క్ ఉన్న ప్రాంతానికి వచ్చాక రెండు రోజుల్లోపు (T+2) వాటిని అప్‌లోడ్ చేసే అవకాశం కల్పించారు. దీనివల్ల మారుమూల ప్రాంతాల్లో పని చేసే వారికి నెట్‌వర్క్ సమస్య అనేదే ఉండదు.

దీని ద్వారా.. ఫీల్డ్ అసిస్టెంట్లు లేదా మేట్‌ల మొబైల్ ఫోన్లు పనిచేయకపోయినా ఆందోళన చెందాల్సిన పనిలేదు. సంబంధిత ప్రోగ్రామ్ ఆఫీసర్ అనుమతితో మరో ఫోన్ ద్వారా 'జన్‌మన్ రేగా' యాప్‌ను ఉపయోగించి హాజరు వేయవచ్చు. కేవలం ఫోన్ పాడైందనే కారణంతో కూలీల పని దినాలు వృధా కాకుండా ఈ నిబంధన ఉపయోగపడుతుంది.

ఇప్పటివరకు హాజరు నమోదు సమయంలో 'ఫేస్ ఆథెంటికేషన్' కోసం కను రెప్పలను పైకి కిందకు కదిలించడం అనేది తప్పనిసరిగా ఉండేది. దీని వల్ల దృష్టి లోపం ఉన్న కూలీల హాజరు నమోదు కాక ఇబ్బందులు పడేవారు. ఇప్పుడు డిజబిలిటీ సర్టిఫికెట్ ఉన్న అంధులకు ఈ నిబంధన నుంచి మినహాయింపు ఇచ్చారు. వారు సాధారణ ఫొటోతోనే హాజరు నమోదు చేసుకోవచ్చు.

టెక్నికల్ కారణాలతో ఈకేవైసీ పూర్తికాని అర్హులైన కూలీలకు పని కల్పించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. అధికారుల ధృవీకరణ ఉంటే ఫేస్ ఆథెంటికేషన్ లేకుండానే వారిని పనిలోకి తీసుకోవచ్చు. అయితే, పెండింగ్‌లో ఉన్న హాజరు వివరాలను 15 రోజుల్లోపు పరిష్కరించాలని.. లేదంటే ఆ డేటా శాశ్వతంగా తొలగిపోతుందని అధికారులు హెచ్చరించారు. ఈ మార్పు వల్ల లక్షలాది మంది గ్రామీణ కూలీలకు ఆర్థిక భద్రత చేకూరనుంది.



# సోషల్ మీడియాకు దూరంగా అలియా భట్

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ మరోసారి వార్తల్లో నిలిచారు. సెలబ్రిటీలు తరచుగా సోషల్ మీడియా విమర్శలు, ట్రోలింగ్, వ్యక్తిగత ఒత్తిళ్ల మధ్య దాన్నుంచి కొంత విరామం తీసుకోవడం సాధారణమే. ఇప్పటికే పలువురు స్టార్‌లు ఇలాంటి నిర్ణయాలు తీసుకున్న నేపథ్యంలో, తాజాగా ఆలియా కూడా సోషల్ మీడియా బ్రేక్ తీసుకోవాలని నిర్ణయించుకున్నట్టు సమాచారం.ఇటీవలి కాలంలో ఆమె ఇంటర్నేషనల్ స్టేజ్‌లపై చేసిన ప్రదర్శనలు, ఫ్యాషన్ అప్పియరెన్సులు సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారితీశాయి. కొంతమంది నెటిజన్లు ఆమె స్టైల్, ఎంపికలపై విమర్శలు గుప్పించగా, మరికొందరు వ్యక్తిగత వ్యాఖ్యలు కూడా చేశారు. ఈ ట్రోలింగ్ ఆమెను లోపల నుంచి ప్రభావితం చేసినట్టుగా సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. బయటకు ఎంత నిర్లక్ష్యంగా కనిపించినా, నిరంతర విమర్శలు ఎంతటి వారినైనా మానసికంగా కలవరపెడతాయని ఆమెకు దగ్గరైన వ్యక్తులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో, ఆలియా కొంతకాలం పాటు సోషల్ మీడియా దూరంగా ఉండి, పూర్తిగా తన కెరీర్ పరమైన కమిట్‌మెంట్స్‌పై దృష్టి సారించాలని భావిస్తున్నట్టు సమాచారం. ముఖ్యంగా ప్రముఖ డైరెక్టర్ సంజయ్ లీలా భన్సాలీ తెరకెక్కిస్తున్న లవ్ అండ్ వార్ సినిమాపై ఆలియా స్పెషల్ ఫోకస్ చేయనున్నట్టు తెలుస్తోంది. ఈ సినిమాలో ఆలియా తన భర్త రణ్‌బీర్ కపూర్‌తో కలిసి నటించనున్నారు. సినిమా రిలీజ్ టైమ్ కు మాత్రమే ఆమె ప్రమోషన్ల కోసం మళ్లీ ప్రజల్లోకి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. అప్పటివరకు పబ్లిక్ అపియరెన్సులు, ఈవెంట్లు, అవార్డు ఫంక్షన్లు వంటి కార్యక్రమాలకు విరామం ఇవ్వాలని ఆలియా నిర్ణయించుకున్నట్టు సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి. వ్యక్తిగతంగా కుటుంబంతో గడిపే సమయాన్ని పెంచుకోవాలనే ఆలోచన కూడా ఈ నిర్ణయానికి కారణమై ఉండొచ్చని తెలుస్తోంది. తన కూతురితో ఎక్కువ టైమ్ గడపాలని ఆలియా భావిస్తున్నారని సమాచారం. సోషల్ మీడియా ప్రస్తుతం సెలబ్రిటీలకు ఫ్యాన్స్ తో డైరెక్ట్ గా అనుసంధానం కల్పించే ప్రధాన వేదిక. అయితే అదే సమయంలో విమర్శలు, అపోహలు, అసత్య ప్రచారాలకు కూడా దారి తీస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో మానసిక ప్రశాంతత కోసం కొంత విరామం తీసుకోవడం సహజమేనని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

Printed, Published & Owned by Kowdagani Jyothi Printed at VM Printers H.No. 8-10-37, Radhika Theatre, Warangal.Telangana- 506002. Published at # 16-1-558/2 SRR Thota,Kareemabad, Warangal. Telangana -506002. Editor: Kowdagani Mohan Rao, RNI No.TELTEL/2016/68994. Cell:9963334550, email: bestvoicenews@gmail.com